క్లుప్తంగా

రేపు కబడ్డీ పోటీలు

ఓర్వకల్లు: మండలంలోని కాల్వబుగ్గలో శుక్ర వారం కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మో త్సవాల సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన జట్లకు వరుసగా రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.6 వేల చొప్పున నగదు బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. ఆసక్తి గల క్రీడాకారులు అదే రోజు ఉదయం 8 గంటల్లోగా రూ.500 ప్రవేశ రుసుం చెల్లించి జట్టు వివరాలను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7989637970, 9704997417 నంబర్లను సం ప్రదించాలని సూచించారు.

భోగేశ్వరాలయంలో వైద్య శిబిరం

గడివేముల: మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని దుర్గా భోగేశ్వరాలయ ఆవర ణలో ఈ నెల 8,9,10వ తేదీల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రెడ్‌క్రాస్ మండల చైర్ పర్సన్ వీవీ కృష్ణయ్య తెలిపారు. నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగే శిబిరాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్‌ఎంపీల గౌరవ అధ్యక్షుడు ఇందిరా వరదా చార్యులు, సెక్రటరీ వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, అనంత్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ చేయుత సభ

సి.బెళగల్: మండల కేంద్రం సి.బెళగల్‌లో వైఎ స్సార్ చేయూత నాలుగో విడత చెక్కుల పం పిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీఓ శకుంతల తెలిపారు. ఉదయం 9 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సభ జరుగుతుందని, ముఖ్య అతిథులుగా కుడా చైర్మన్ కోట్ల హర్షవ ర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమూలపు సతీష్ హాజరవుతారని చెప్పారు. లబ్ధిదారులు, మండల ప్రజాప్రతినిధులు, అధి కారులు విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.6.66 కోట్లు పంపిణీ చేయనున్నట్లు వైకేపీ ఏపీఎం వెంకటస్వామి తెలిపారు.

గిరిజనులంతా వైఎస్సార్‌సీపీతోనే..

కల్లూరు: రాష్ట్రంలో గిరిజనులంతా వైఎస్సార్‌సీపీ తోనే ఉన్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ బుధ వారం ఓ ప్రకటనలో తెలిపారు. గిరిజనులను ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవులు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌దేనని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే గిరి జనలు మరింత అభివృద్ధి చెందుతారన్నారు.

చంద్రబాబుకు బెస్తలు బుద్ధి చెప్పాలి

రాష్ట్రంలోని బెస్తలు చంద్రబాబుకు బుద్ధి చెప్పా లని జాతీయ మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు బెస్త శ్రీనివాసులు అన్నారు. బీసీలను దగా చేసిన పార్టీ టీడీపీ అని తెలిపారు. రాష్ట్రంలో బెస్తలను గుర్తించిన పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నా రు. పాణ్యం నియోజకవర్గంలో ఎందరో బీసీల కు పదవులు ఇచ్చారన్నారు.

హత్యాయత్నం కేసు నమోదు

కల్లూరు: ఉలిందకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో హత్యాయత్నం కేసు నమోదైంది. ఎస్ఐ నరేష్ వివరాల మేరకు... దొడ్డిపాడు గ్రామానికి చెం దిన పింజరి మహమ్మద్ రఫీ మంగళవారం రాత్రి 9.30 గంటల సమయంలో స్కూల్ వద్ద వాకింగ్ చేస్తుండగా అదే గ్రామానికి చెందిన ఖలీల్ బాషా, ఇంకొందరు కత్తితో దాడి చేశారు. తీవ్ర గాయాలు కావడంతో అతన్ని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రఫీ అన్న అల్లిపిర బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామని ఎస్ఐ వెల్లడించారు.

హెల్త్ క్యాంప్‌లో 182 మందికి వైద్య సేవలు

సి.బెళగల్: గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరి రక్షణ కోసం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఈఓఆర్డీ సందీప్ అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలంలోని కంబదహాల్ గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అయన సందర్శిం చారు. ఈసీజీ, కంటి పరీక్షల తీరును పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. హెల్త్ క్యాం ప్‌లో 182 మందికి వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ సునిత తెలిపారు.

బతుకు బాటలో మృత్యుఒడికి..

- నల్లమల ఘాట్ రోడ్డులో ప్రమాదం
- భర్త మృతి, భార్యకు గాయాలు

ఆత్మకూరురూరల్: శివరాత్రి సందర్భంగా కోటప్ప కొండపై జరిగే ఉత్సవంలో బొమ్మలు అమ్ముకుని జీవనోపాధి పొందాలని బయలుదే రిన దంపతులు రోడ్డు ప్రమాదానికి గుర య్యారు. భర్త మృతి చెందగా, భార్య స్వల్ప గాయాలతో బయటపడింది. ఆత్మకూరు పోలీ సుల వివరాల మేరకు..కల్లూరు మండలం పం దిపాడుకు చెందిన ఉగ్గన్న, లక్ష్మీ ఏటా శివరా త్రికి బొమ్మలు, పూసల దండలు విక్రయించేం దుకు కోటప్పకొండకు వెళుతుంటారు. బుధవారం ఇద్దరూ బైక్‌పై వెళ్తుండగా ఆత్మ కూరు అటవీ డివిజన్ పరిధిలోని బైర్లూటీ - రోళ్లపెంట మధ్యలో ఎదురుగా వస్తున్న టాటా క్యాంపర్ వాహనం వేగంగా ఢీకొంది. దీంతో ఉగ్గన్న అక్కడికక్కడే మృతి చెందాడు. లక్ష్మి స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయట పడింది. మృతదేహాన్ని ఆత్మకూరు ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ నారాయణ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాలకు కొత్త కళ

గుంతలు పడిన మట్టిరోడ్లు, కాలువలు లేక రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు, వర్షం వస్తే బురదమయంగా ఉండే వీధులు.. ఇవన్నీ గతం. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలు కొత్త కళను సంతరించుకున్నాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక వాటి రూపురేఖలు మారిపోయాయి. గడపగడపకు మన ప్రభుత్వ నిధులతో అన్నీ గ్రామాల్లో రోడ్లు, మురుగునీటి కాలువులు ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలు పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- మండలంలో జోరుగా సీసీరోడ్ల నిర్మాణం
- ప్రతి వీధిలో రోడ్లు, మురుగునీటి కాలువలు
- రూ.3కోట్ల నిధులు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

కోడుమూరు రూరల్: కోడుమూరు మండలానికి గడపగడపకు మన ప్రభుత్వం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సీసీరోడ్లు, మురుగునీటి కాల్వల నిర్మాణానికి ప్రభుత్వం రూ.3 కోట్లు విడు దల చేసింది. ఈ నిధులతో పంచాయతీరాజ్ అధి కారులు కోడుమూరు మండల పరిధిలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వల నిర్మాణ పనులను వేగంగా చేస్తున్నారు. గతంలో సీసీరోడ్లు, మురుగునీటి కాల్వలు లేకపోవడంతో ఆయా కాల నీలు, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారు. ఇక వర్షాకాలం వస్తే మట్టి రోడ్లు బురదమ యంగా మారేవి. రాకపోకలకు అంతరాయం కలిగే ది. ప్రజల ఇబ్బందులను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయా కాల నీల్లో రోడ్లు వేసేందుకు రూ.3 కోట్లను విడుదల చేసింది. ఇందులో ఉపాధి హామీ పథకం కింద రూ.60 లక్షలను విడుదల చేసింది.

జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ముదుమలగుర్తి గ్రామానికి రూ.9లక్షలు, ఎర్రదొడ్డికి రూ.9 లక్షలు, గోరంట్ల రూ.12లక్షలు, ప్యాలకుర్తి రూ.7 లక్షలు, వెంకటగిరి రూ.3 లక్షలు, క్రిష్ణాపురం రూ.3లక్షలు, కోడుమూరు రూ.17లక్షలు మంజూ రయ్యాయి.



కోడుమూరులో వేస్తున్న సిమెంట్ రోడ్డు

గడపగడపకు మన ప్రభుత్వం కింద మంజూరైన నిధుల వివరాలు	
అనుగొండ	రూ.20 లక్షలు
కల్లపరి	రూ.20లక్షలు
కోడుమూరు	రూ.కోటి
వర్కూరు	రూ.40లక్షలు
ప్యాలకుర్తి	రూ.25 లక్షలు
ఎర్రదొడ్డి	రూ.10లక్షలు
గోరంట్ల	రూ.10లక్షలు
వెంకటగిరి	రూ.15లక్షలు

నెరవేరిన సుందరయ్య నగర్ వాసుల కల

కోడుమూరులోని సుందరయ్యనగర్‌లో 20 ఏళ్ల నుం చి ప్రజలు నివాసముంటున్నా కాలనీలోకి వెళ్లేం దుకు సరైన రోడ్డు వసతి ఉండేది కాదు. దీంతో ప్రభుత్వం సీసీరోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలను మంజూరు చేయడం, పది రోజుల్లోనే రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడంతో నేడు ఆ కాలనీ కొత్త రూపును సంతరించుకుంది. కాలనీవాసుల ఇబ్బందులు తొలగిపోయాయి.



వెంకటగిరిలో మురుగునీటి కాల్వ నిర్మాణం

రోడ్డులేక చాలా ఇబ్బంది పడేవాళ్లం



మా కాలనీకి సరైన రోడ్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. వానకాలమొస్తే చాలు ఇళ్ల ముందర బురదమయం గా ఉండేది. ఇంట్లో నుం చి బయటకు వచ్చేందుకు కూడా కష్టంగా ఉం డేది. మా ఇబ్బందులు తెలుసుకున్న ప్రభుత్వం మా కాలనీకి రోడ్డు వేయడం ఎంతో ఆనందం గా ఉంది.

–వీరేష్, సుందరయ్య నగర్, కోడుమూరు

వేగంగా రోడ్ల నిర్మాణం



మండలానికి గడపగడ పకు మన ప్రభుత్వం, ఉపాధి హామీ పథకం కింద సీసీరోడ్డు, మురు గునీటి కాల్వల నిర్మా ణానికి రూ.3 కోట్లు మం జూరయ్యాయి. మంజూరైన నిధులతో ఆయా గ్రామాల్లో వేగంగా సీసీరోడ్లు, మురుగునీటి కాల్వలను నిర్మిస్తున్నాం.

–గంగరాజు, పీఆర్ ఏఈ, కోడుమూరు



కోడుమూరు సుందరయ్యనగర్‌లో సీసీరోడ్డు

పన్ను బకాయిలు చెల్లిస్తే వడ్డీ మాఫీ

గూడూరు: గూడూరు మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలాలపై పన్ను బకాయిలు ఒకేసారి చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని మున్సిపల్ కమిషనర్ వి.దివా కరరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీలోగా వన్ టైమ్ సెటిల్మెంట్‌గా చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు సది ్వనియోగం చేసుకోవాలని కోరారు.

కేసీ కాల్వకు నీటి విడుదల

గూడూరు: కర్నూలు ప్రజల తాగునీటి అవసరాల కోసం సుంకేసుల రిజర్వాయర్ నుంచి కేసీ కాల్వకు బుధవారం 159 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి నట్లు డ్యాం అధికారులు తెలిపారు. డ్యాంలో ప్రస్తుతం 0.143 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

గడివేముల: మండల పరిధిలోని ఎర్రమల కొం డల్లో వెలసిన సర్వేశ్వరస్వామి గుహాలయం, ఏడూర్ల గవిలోని శివాలయంలో శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గని ప్రతాపరెడ్డి తెలిపారు. గణపతి పూజ, పంచామృ తాభిషేం తదితర పూజా కార్యక్రమాలు ఉంటా యన్నారు. అలాగే శివపార్వతుల కల్యాణం నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

మరోసారి వేలంపాట వాయిదా

గూడూరు: మున్సిపాలిటీలో వారపు సంత, పెద్ద పశువుల మార్కెట్, కమేలా నిర్వహణకు వేలం పాట మరోసారి వాయిదా పడింది. బుధవారం నిర్వహించిన వేలం పాటకు ఎవరూ ముందుకు రాకపోవడంతో వాయిదా వేసినట్లు కమిషనర్ వి.దివాకరరెడ్డి తెలిపారు.

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- శకునాలలో రూ.18 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు
- భైరాపురంలో రూ.45 లక్షలతో సీసీ, గ్రావెల్ రోడ్లు
- ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ఓర్వకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే పేదలకు సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృ ద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కాటసాని రాంభూ పాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఓర్వకల్లు మండలం లోని శకునాల, ఓర్వకల్లు, భైరాపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఓర్వకల్లులో రూ.12 లక్షలతో ఏర్పాటు చేసిన ప్రధా నమంత్రి జన ఔషధిని.. భైరాపురం గ్రామంలో సుమారు రూ.45 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, గ్రావెల్ రోడ్లను ప్రారంభించారు. శకునాల గ్రామం లో సుమారు రూ.18 కోట్లతో నిర్మించిన సచివాల యం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ భవ నాలు, సీసీరోడ్లు, పొలం రస్తాలకు నిర్మించిన మట్టి రహదారుల శిలాఫలకాలను ఆయన ఆవిష్కరిం చారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరు పేదలకు సంక్షేమ పథకాలతో ఆర్థిక చేయూత ఇవ్వ డమే కాకుండా పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. సోలార్ ప్రభావిత ప్రాంతాలైన శకునాల, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో సీసీరోడ్లు, రైతుల సౌక ర్యార్థం పొలం రస్తాలను ఏర్పాటు చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో సోలార్ నిధులను సోలార్ ప్రభావేతర ప్రాంతాలకు తరలించారని ఆరోపిం చారు. 2018 నుంచి గ్రామాభివృద్ధి కోసం అప్పటి కలెక్టర్ వీరపాండ్యన్‌తో మాట్లాడి సుమారు రూ.17.50 కోట్ల నిధులను ఖర్చు చేయడం జరిగింద న్నారు. ప్రజలు అప్పటి ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తారతమ్యాలను గమనించాలని కోరారు. మరోసారి వైఎస్ జగన్‌ను, తనను ఆశీర్వ దించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, వైస్ ఎంపీపీ పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, సర్పంచ్ రాధిక, పంచాయతీ రాజ్ ఈఈ మద్దన్న, డీఈ మనోహర్, ఎంపీడీఓ మల్లీశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు నాగశిరీష, నాయకులు బీరం పుల్లారెడ్డి, శివారెడ్డి, సాంబశివారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పరమేశ్వర రెడ్డి, గోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



గడివేముల: రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

గడివేములలో రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

గడివేముల: వైఎస్సార్‌సీపీ హయాంలో పేదల సొం తింటి కల సాకారమైందని ఎమ్మెల్యే కాటసాని రాం భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం గడివేముల సచి వాలయంలో జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయన అందజేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇంటిపట్టాలు ఇవ్వడంతో పాటు వాటికి హక్కులు కల్పించేందుకు రిజిస్ట్రేషన్లు చేయిం చిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. తాగునీరు, ఉచిత మీటర్లు, రోడ్లు, విద్యుత్, ఇతర సౌకర్యాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందన్నారు. అనంతరం మం డలంలోని 1248 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు పోగుల చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి పరుగులు



సీసీరోడ్డు, పైప్‌లైన్ ప్రారంభోత్సవంలో కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్, సతీష్



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ నేతలు

- కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్, ఆదిమూలపు సతీష్

కోడుమూరు రూరల్: వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతి గ్రామం, ప్రాంతం అభివృద్ధి చెందుతోందని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సతీష్ అన్నారు. బుధ వారం మండలంలోని వెంకటగిరి గ్రామంలో రూ.3 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే రూ.20లక్షలతో కోడుమూరు హంద్రీ నుంచి ఏర్పాటు చేసిన మంచినీటి పైపులైన్‌ను ప్రారంభించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధి కారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి గ్రామంలో సచి వాలయం, హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలతో పాటు మౌలిక వసతులను కల్పించినట్లు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అ ధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, తిమ్మా రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

వెంకటగిరికి చెందిన టీడీపీ నేతలు రామక్రిష్ణారెడ్డి, సప్పోగు మద్దిలేటి, తెల్లప్ప, హనుమంతు, హను మన్న, సుంకన్న, దుబ్బన్న, రంగన్న, గిరిబాబు, మద్దిలేటి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారిని కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, సతీష్ పార్టీలోకి ఆహ్వానించారు.

భోగ భాగ్యాలిచ్చే భోగేశ్వరుడు

- నేటి నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు
- భక్తులకు సకల సౌకర్యాలు
- ఆలయ చైర్మన్ సునీల్‌కుమార్‌రెడ్డి, ఈఓ చంద్రశేఖరరెడ్డి

గడివేముల: మండల పరిధిలోని గడిగరేవుల గ్రామ సమీపంలోని ఎర్రకనుమ కొండల్లో వెలసిన దుర్గాభోగే శ్వరస్వామిని దర్శించుకుంటే పాపాలు తొలుగు తాయని భక్తుల విశ్వాసం. భక్తులకు భోగభాగ్యాల నిచ్చే భోగేశ్వరుడి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 7 నుంచి 11వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించ నున్నారు. 7వ తేదీ గడిగరేవుల గ్రామంలో ఉత్సవ మూర్తులకు వరప్రయాణం, 8న స్వామివారి ఆలయ ప్రవేశం, ధ్వజారోహణం తదితర కార్యక్రమాలు జరగ నున్నాయి. 9న నంది వాహన సేవ, తిరుమంజనం, కల్యాణోత్సవం జరగనుంది. 10న రథోత్సవం, 11న నాకబలి, వసంతోత్సవంతో బ్రహోత్సవాలు ముగు స్తాయి. అదేవిధంగా గడిగరేవుల గ్రామంలో స్వామి,అ మ్మవారి ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహి స్తారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నం ద్యాల, నందికొట్కూరు ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సుల నడపనున్నారు.



దుర్గాభోగేశ్వరాలయం

సాంస్కృతి కార్యక్రమాలు

ఈ నెల 8వ తేదీ రాత్రి దేవనర్తకి నాటకం, 10న మధ్యాహ్నం కోలాటం, రాత్రి నెల్లూరు సుస్వర ఈవెం ట్స్ బృందంతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. భక్తు లకు అన్నదాన సత్రం, కాశీరెడ్డినాయన, బ్రాహ్మణ, రెడ్డి, వీరశైవ, ఆర్యవైశ్య అన్నదాన సత్రాల్లో అన్న దానం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

9న బండలాగుడు పోటీలు

ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల బండలా గుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సునీల్ కుమార్‌రెడ్డి తెలిపారు. విజేతలకు (నాలుగు పండ్ల లోపు వృషభాలు) వరుసగా రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలను అందిస్తామన్నారు.

భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నాం



మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రత్యేక క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు, తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాం. వివిధ ప్రాం తాల నుంచి వచ్చే భక్తులకు అనుగుణంగా మౌలిక సదుపాయా లను ఏర్పాటు చేస్తున్నాం.

–సునీల్‌కుమార్‌రెడ్డి, చైర్మన్, భోగేశ్వరాలయం

తాగునీటి సమస్య రానీయొద్దు

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ సునీత

గూడూరు: వేసవి ప్రారంభం కావడంతో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సునీత అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ హాలులో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ.. తాగునీటి సమస్య ఏర్పడకుండా అధికారులు ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. చేతిపంపు బోర్లు, పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేసి నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఎంపీడీఓ కుమారి జయశ్రీ మాట్లాడుతూ.. గ్రామాల్లో నీటి సమస్యలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాసనాయక్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై సోలార్ విద్యుత్ ఏర్పా టుకు ప్రోత్సహిస్తోందని.. ఆసక్తి ఉన్న వారు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. పీఆర్ ఏఈ గోపాల్ రావ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో అభివృద్ధి పనులను సర్పంచ్‌లు వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. ఎన్నిల కోడ్ వచ్చేలోపు మంజూరు అయిన పనులను మొదలు పెట్టుకుంటే బిల్లులు చేస్తామని, లేకుంటే నిధులు వెనక్కుపోతాయని తెలిపారు. సమావేశంలో హెల్త్ కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి, ఏఓ శ్రీవర్ధన్‌రెడ్డి, ఈఓఆర్డీ మధులత, మండల పరిషత్ కార్యాలయ ఏఓ విజయసింహారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ సునీత

ప్రతిపక్షాల అసత్యాలను తిప్పికొడదాం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కల్లూరు: టీడీపీ, జనసేన చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొడ దామని కల్లూరు అర్బన్ జేసీఎస్ కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధ వారం కల్లూరు అర్బన్ 21, 28వ వార్డు నాయకులతో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ప్రజల సంపూర్ణ మద్దతు ఉంద న్నారు. ప్రభుత్వం ఈ ఐదేళ్లలో చేసిన మంచిని ఇంటింటికీ వెళ్లి వివరిం చాలని తెలిపారు. నాయకులు భీమాశంకర్‌రెడ్డి, సాన శ్రీనివాసులు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు

పాణ్యం: మండలంలో తాగునీటి ఎద్దడి రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ మధుసూదన్, ఏఈ మధుశేఖర్ తెలిపారు. బుధవారం పాణ్యంలోని పలు గ్రామాల్లో నీటి సమస్యలపై ఆరా తీశారు. నీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.